
# దేశద్రోహులు




ఎమ్. అరుణ

రాజమండ్రి బైపాస్ రోడ్డు మీద కారు వేగంగాపోతోంది. రవి రాజ్ డ్రైవింగులో దిట్ట.

'హలో! వెనుదిరగొద్దు. కారుపోనీయండి! ఆపొద్దు! ఆపితే నాచేతిలో రివాల్వర్ పేలుతుంది. మాటలు వినిపించాయి. ఇంతలో మెడమీద బలంగా రివాల్వర్ ఆన్చారు ఎవరో. ఏదో గుచ్చుకుంటున్నట్లుగా ఉంది. ఏం చేయాలో తోచ లేదురవిరాజ్‌కు. కారు తిన్నగా వైజాగ్ వెళ్ళే రోడ్డువేపు పోనీయండి. పిచ్చివేషాలు వేస్తే రివాల్వర్ పేలుతుంది. మళ్ళీ వినిపించింది. నీ పక్కసీటులో ఉన్న బ్రీఫ్‌కేసు నిండా కేషుందని నాకు తెలుసు. మళ్లీ వినిపించింది. నీదంతా బ్లాక్ మనీ అని నాకు తెలుసు. నీకు ఎక్కడెక్కడ ఆస్తుందో ఎక్కడెంత బ్యాంకు క్యాషుందో అంతా నాకు తెలుసు. కానీ వెనక్కి తిరిగి నన్ను చూడకు. నేనెవరో తెలుసుకోడానికి ప్రయత్నించకు. మాటలు ఆగాయి. రవిరాజ్ మస్తిష్కంలో ఎన్నో ఆలోచనలు. తన జీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదు. వెనుక ఎవరో తెలియటంలేదు. ఏం చేస్తాడో, తెలియటం లేదు. కారు రోడ్డుమీద తనకేమీ పట్టనట్టుగా వెళ్లిపోతోంది. కొంతదూరం పోయాక నిర్మానుష్యం. గాఢంగా చీకటి. ఎక్కడో దూరంగా రోడ్డు మీద ఏదో ఎద్దులబండి కామోసు పోతోంది. దానికి వేళ్ళాడుతున్న లాంతరు వెలుగుమాత్రం కనపడుతోంది.

"కారాపు" గద్దించాడు ఆగంతకుడు. కారాగింది. వెనక్కి తిరిగి చూడకుండా కారుదిగి ఎదరకు నడుస్తూ. వెళ్ళు. ఏమాత్రం తెలివి ఉపయోగించినా నా చేతిలో రివాల్వర్‌కు పని అప్పచెప్పవలసి వస్తుంది. నీ బ్రీఫ్‌కేస్‌లో వజ్రాలు, కేషు విలువ ఇరవై ఐదు లక్షలు పైన ఉంటుంది. అది నాకు తెలుసు. అంత సొమ్ము కోసం ఏమైనా జరగొచ్చు నీకు. కాని ప్రాణహాని ఉండదు నేను చెప్పినట్లు వింటే. మర్యాదగా దిగి ఎదరకు నడు. భీకరంగా వినబడింది. రవిరాజ్ ఇక ఆలోచించుకోడానికి వ్యవధిలేదు. తను చిన్నతనంలో డిటెక్టివ్ బుక్స్ చదివేవాడు. కానీ నిజ జీవితంలో ఇలా జరుగుతుందని ఎప్పుడూ ఊహించలేదు. కాళ్ళు చేతులు వణకసాగాయి.

మామూలుగా అంతగా భయపడడు రవిరాజ్. కానీ ఇవ్వాళ తనతో బాటుగా ఇంత సొమ్ము ఉండటంతో, ఆగంతకుడు చెప్పినట్లుగా సొమ్ముకోసం ఏదైనా జరగటం తనకు తెలుసును కాబట్టే నెమ్మదిగా కారు డోర్ తెరచి బయటకు దిగాడు. చేతులెత్తి ఎదరకు నడు. మళ్లీ వినిపించింది. చేతులెత్తి నెమ్మదిగా నడవటం ప్రారంభించాడు. వెనుకకు తిరిగి చూద్దామనిపించింది కానీ,ఇంతలో వెనుకకు తిరిగితే చస్తావు! గట్టిగా అన్నాడు ఆగంతకుడు. ఎదురుగా ఉన్న రోడ్డమ్మట అలా నడుస్తూ ఉండగానే కారు స్టార్టయిన శబ్దం. వెంటనే కారు స్పీడందుకుని అటువేపుగా ఉన్న రోడ్డమ్మట వెళ్ళిపోయింది. వెనుతిరిగి చూసేంతలో శర వేగంతో కారు వెళ్లిపోయింది. లైట్లు ఆర్పి కారు వెళ్ళటంతో కారులో ఉన్న మనిషిని ఏవిధంగామూ గుర్తించలేకపోయాడు రవిరాజ్. అక్కడనుండి వెనుకకు తిరిగాడు. చాలాసేపు నడిచి ఊర్లోకి వచ్చి వెంటనే పోలీస్ రిపోర్టు ఇచ్చాడు రవిరాజ్. ఇంటికి వచ్చి నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు. రెండురోజులు గడిచాయి. ఆ ఊరికి ఏభై మైళ్ళదూరంలో తనకారు దొరికిందని వెంటనే తమను కలుసుకోవలసిందిగా పోలీస్‌స్టేషన్ నుంచి కబురొచ్చింది. బయలుదేరాడు రవిరాజ్. కారు తమకు దొరికిందని కారులో ఏ వస్తువులు దొరకలేదని వివరించాడు ఇనస్పెక్టర్ తన బ్రీఫ్‌కేసు చాలా విలువైందని, ఎలాగైనా వెదకి పెట్టమని బ్రతిమిలాడాడు రవిరాజ్. నా ప్రయత్నం నేను చేస్తా. అంతకంటే నేనేమీ చేయలేను అన్నాడు ఇనస్పెక్టర్. దీనంగా బయటకు వచ్చాడు రవిరాజ్. రెండు రోజులనుంచి కంపెనీకి వెళ్ల లేదు. ఏం చేయాలో తోచటంలేదు. తన దగ్గరున్న కేష్ వజ్రాలలో సగం కొంతమందికివ్వాలి ఎలా? ప్రశ్నలతో బుర్ర వేడెక్కిపోతోంది రవిరాజ్‌కి. అనుకోకుండా జరిగిన ఈహఠాత్పరిణామానికి జీవితంలో నీరుగారిపోయాడు. జీవితంలో ఇప్పటివరకూ కష్టపడుతూనే వున్నాడు. కోట్లు సంపాదించాలన్న బలమైనకోరికతో సంపాదిస్తూనే ఉన్నాడు.



## సందేశం


* టూర్‌లోవున్న జోగారావ్ తన చిన్న కొడుక్కి ఓ వెయ్యిరిగిన బుద్ధుడి శిల్పం గల గ్రీటింగ్ కార్డు పంపాడు. బొమ్మచూసి కార్డు వెనక్కి తిప్పి చూస్తే ఇలావుంది. "గోళ్ళు నోటితో కొరుక్కోడంమానకపోతే ఏంజరుగుతుందో చూశావా మరి.

కానీ ఇప్పుడు జరిగిన ఈ వింతతో దిగాలుపడి పోయాడు. వారం గడిచిపోయింది. పోలీసు ఎంక్వైరీ చేశాడు. ఇంకా ఏమీ తెలియలేదన్నారు వారు. ఇక సొమ్ము పోయినట్టే. ఎవరో తనకు వినబడేలా అన్నారు. తడబడే అడుగులతో పోలీస్ స్టేషన్ బయటకు వచ్చాడు. కారెక్కి తిన్నగా బార్‌కు వెళ్ళాడు. చిత్తుగా త్రాగాడు. తను సంపాదించిందంతా కలిసి ఒకేసారి పోయినట్లయింది. మిగిలిన వాళ్ళకు ఇవ్వవలసిన సొమ్ముకు నా ఆస్తంతా లాక్కుంటారు. జుట్టు పీక్కున్నాడు. లోకమమంతా చీకటిగా కన్పించింది. అడుగులో అడుగువేసుకుంటూ కారు దగ్గరకు వచ్చి కారెక్కాడు. కారెలా నడిపాడో తనకే తెలియదు. కాసేప్పట్లో ఇల్లు చేరాడు. తలుపు తీసి లోపలికి ప్రవేశించి తూలుతూ తూలుతూ సోఫాలో జారగిలి పోయాడు. తల ప్రక్కకు వాల్చాడు. తలకు ఏదో తగిలినట్లయింది. కొద్దిగా కళ్ళు విప్పారించుకుని చూశాడు. బ్రీఫ్‌కేస్. మళ్ళీ మత్తు ఇంకొంచం వదిలిం చుకుని చూశాడు. తనదే బ్రీఫ్‌కేస్. వెంటనే తెరిచి చూశాడు. దానిలో కేష్, వజ్రాలు లెక్కపెట్టాడు. అన్నీ వున్నాయి. మతిపోయినట్లయింది రవిరాజ్‌కు. ఆనందంతో ఉక్కిరిబిక్కిరయిపోయాడు. పక్కనే ఒక కవరు కనిపించింది. ఏమిటి చెప్మా! కవరు తీశాడు.

సారీ మిస్టర్ రవిరాజ్! మీరు ఇంతగా దిగాలు పడిపోతారనుకోలేదు. మీ బ్రీఫ్‌కేసు తీసుకునే ముందు రోజు జ్ఞాపకం తెచ్చుకోండి. మీరు రాజ్ విమల్ బార్‌లో త్రాగుతూ మీ ఫ్రెండ్స్‌తో పందెం చేశారు. నా జీవితంలో ఎదురులేదు. ఎటువంటి అవాంతరం వచ్చినా తట్టుకోగలను. జీవితంలో నాకు తరతరాలకు లోటులేదు. ఛాలెంజ్. అన్నారు. మీ ఫ్రెండ్స్‌అంతా నవ్వి ఊరుకున్నారు. కానీ మీకు దగ్గరలోనే ఉన్న టేబిల్‌పై నేను నా లవర్ (అఫ్‌కోర్సు త్వరలో మ్యారేజి చేసుకోబోతున్నాను) తో విస్కీ సేవిస్తున్నాను. ఆ మాటలు విన్నాక నా వుడ్‌బి అంటే అదే నా లవర్ నాతో సరదాగా పందెం వేసింది. మిమ్మ ఎలాగైనా ఒక ఆట పట్టించమని. సరే రంగంలో దిగాను. మీరు ఇంతగా దిగాలు పడతారనుకోలేదు. సారీ అని వుంది.

ఎవరు! లెటరు వ్రాసింది ఎవరు! వాళ్ళు పందెం వేసుకోవటమేమిటి! నా జీవితంతో ఆట ఆడటమేమిటి! వాటీజ్ దిస్ ప్రాక్టికల్ జోక్! కోపం వచ్చింది. కానీ ఏం చేయగలడు.కానీ ఎదురుగా తనమే పోగొట్టుకున్నాననుకున్న తన సర్వస్వము. ఎవరైతే ఏముంది అని మళ్ళీ తనలో తానే సర్దుకుని ఇక జీవితంలో డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండాలనుకున్నాడు. ఇంతలో ఫోన్ మ్రోగింది. మిస్టర్ రవిరాజ్ రేపు మధ్యాహ్నం హోటల్ దర్బార్‌కి రండి. మీ సొమ్మంతా

జాగ్రత్తగానే వుందికదా! భయపడకండి, తప్పక వస్తారు కదూ! వెంటనే రవిరాజ్ అందుకున్నాడు. హల్లో! ఎవరు మీరు! నన్ను ఇంత సస్పెన్సులో పెడుతున్నారు. ఇంతలో ఫోను డిస్కనెక్ట్ అయ్యింది. ఆ రోజు అలాగడిపి మర్నాడు యథావిధిగా కంపెనీకి వెళ్ళి




హుషారుగా మళ్ళీ తన పనులు ప్రారంభించేడు. ఎవరు? అతనెవరు? నన్ను ప్రాక్టికల్ జోక్‌లాఫూల్‌ని చేసింది ఎందుకు? అతను ఉత్తరంలో రాసిన విధంగానే సరదాగానే చేశాడా? కానీ అంత తెలివైన నన్ను చేయటానికి అతను ఎవరై ఉండాలి? ఆలోచనలతో అతని మస్తిష్కం వేడెక్కి పోతోంది. ఒకపక్క కంపెనీ పనులు పూర్తి చేసుకుంటున్నాడు. ఇన్నాళ్ళుగా పంజరంలో పక్షిలా తనమనస్సు అధఃపాతాళ లోకానికి తొక్కివేయబడినట్టయింది కానీ, నిన్న తన సొమ్ముదొరకటంతో మళ్ళీ వేయి ఏనుగుల బలం వచ్చినట్టయింది. ఎవరో? తనను ఈ విధంగా ఫూల్‌ని చేశాడు? దుర్మార్గుడు మనసులో మళ్ళీ తిట్టుకున్నాడు. మళ్లీ ఆలోచించాడు. 'అవును. నిజంగానే ఆ సొమ్ము దొంగిలించినతను మళ్ళీ తన బ్రీఫ్‌కేసు ఇవ్వకపోతే తను ఏమై ఉండేవాడు. ఆ ఆలోచన రాగానే మళ్లీ ఆగంతకుని తిట్టుకోవటం మానేశాడు. మధ్యాహ్నమయింది. మేనేజరుకు పనులప్పగించి తన మారుతి కారులో బయలు దేరాడు. కాస్సేపట్లో హోటల్ దర్బారా పోర్టికోలో కారాగింది. అక్కడ వందల కొద్దీ కార్లు రోజు వస్తూపోతూనే ఉంటాయి.

కారు దిగి లోపలికి ప్రవేశించాడు. ఒక ఫ్లోర్‌లో హోటల్ రెస్టారెంటు. ఇంకొకఫ్లోర్‌లో బార్ ఉన్నాయి. తను ఎక్కడకు వెళ్లాలి తెలియటం లేదు. సరే జరిగేది ఎలాగైనా జరుగుతుందన్నట్టుగా హోటల్‌లో ప్రవేశించాడు. విశాలమైన హోటలు హాలులో ఒకవేపు ఖాళీగానున్న టేబిలుచూచి కూర్చున్నాడు. ఇంతలోబేరర్‌వచ్చి నిలబడ్డాడు. మీరేనా మిస్టర్ రవిరాజ్ రెండవ ఫ్లోర్‌లో బార్ నుండి మిమ్మల్ని ఎవరోరమ్మంటున్నారు. లేచాడు. నెమ్మదిగా హాలులో ఒక ప్రక్కగానున్న మెట్లెక్కి రెండవ ఫ్లోరులో ప్రవేశించాడు. గ్లాస్‌డోర్ తెరుచుకుని లోపలికి ప్రవేశించాడు. లోపలంతా చల్లని గాలితో నిండి ఉంది. లోపల వందకుపైగా టేబుల్సు ఉన్నాయి. బార్‌లోచాలామంది ఉన్నారు. తనను పిలిచింది ఎవరో తెలియలేదు. అలాగే నిల్చొని చూస్తున్నాడు. ఇంతలో హలో! వినిపించింది. ప్రక్కకు తిరిగాడు. ఎవరో ఇరవై రెండో, ఇరవైమూడేళ్ళ వయస్సుంటుందేమో స్మార్ట్‌గా ఉన్నాడు. అయామ్ కృష్ణకాంత్ అని చేయిచాచాడు. ఎవరో తెలియటంలేదు కాని అతను చేయిచాచేటప్పటికి షేక్ హేండ్ ఇచ్చాడు. అతని వెనుకగా అతని ప్రక్కకు వచ్చింది ఒకామె. షి ఈజ్ మై వుడ్‌బి. షి ఈజ్ నీరజ. చాలా చాలా బ్యూటీఫుల్‌గా ఉంది. మోడ్రన్‌డ్రస్‌లో తళతళ మెరిసిపోతోంది. నమస్తే అందావిడ. తనుకూడా నమస్తే అన్నాడు. రండి, టేబిల్ అక్కడ రిజర్వు చేశాను అంటూ తనను అతనితో పాటుగా తీసుకు వెళ్లాడు. ఇతనా నన్ను ఫూల్‌ని చేసింది. అతనినిచూస్తే నమ్మశక్యంగాలేదు.

ఒకవేళ ఎవరికైనా చెప్పినా కూడా అతనిని చూస్తే ఎవరూ నమ్మరు. ఇంకా ఆశ్చర్యంలోనుండి తేరుకోకముందే టేబుల్ దగ్గర ఆగాడు. కూర్చోండి సీటు ఆఫరు చేశాడు కృష్ణకాంత్ ఒక వేపున కృష్ణకాంత్

కూర్చున్నాడు. వేరొక ప్రక్కగా రవిరాజ్ కూర్చున్నాడు. నీరజ కృష్ణకాంత్ ప్రక్కన కూర్చొంది. ఇంక ఆగలేక అడిగాడు రవిరాజ్.

" మీరెవరసలు. ఏం చేస్తుంటారు?"

" అంతాచెపుతాను. నేను క్రైమ్‌బ్రాంచి ఇనస్పెక్టరును" అని అతని కార్డు అందించాడు కృష్ణకాంత్.

"మరి నామీద ఈ విధమైన న్యూసెన్సు ఎందుకు చేశారు" అడిగాడు రవిరాజ్

ఒరిజినల్‌గా చాలా ధైర్యవంతుడు. కారులో వున్న బ్రీఫ్ కేసులో తన క్యాష్ సర్వస్వము ఉండటంతో అది పోతుందన్నభయంతో జీవితంలో మొదటిసారిగా అలా జరగటంతో ఆరోజు మాత్రమే అలా భయపడ్డాడు.

"శాంతించండి మిస్టర్ రవిరాజ్. దేశద్రోహులు కొందరి ఆటకట్టడంలో మిమ్మల్ని పావుగా ఉపయోగించ వలసివచ్చింది" నిజం చెప్పాడు కృష్ణకాంత్.

ఆశ్చర్యపోయాడు రవిరాజ్.


చెప్పడం ప్రారంభించాడు కృష్ణకాంత్.

"నేను మూడునెలల క్రితం నా ట్రైనింగ్ పూర్తి చేశాను. నాకు మొదటిసారిగా ఒకకేసు ఇవ్వబడింది. మిలటరీలో పనిచేస్తూ పనిచేస్తూ సడన్‌గా మానివేసిన శేఖరం అనే అతను మన మిలిటరీ స్థావరాలకు సంబంధించిన ముఖ్యమైన కాగితాలను ఎన్నో చేరవేసి ఎంతో సంపాదించినట్లు, అతను మిలటరీలోంచి వెళ్ళిపోయిన ఎనిమిదేళ్ళకు మాకు ఈ మధ్యనే ఇన్ఫర్మేషన్ వచ్చింది. ఆ కేసు పూర్తి చేశాను" మధ్యలో ఆగాడు కృష్ణకాంత్. ఇంతలో బేరర్ వచ్చాడు. మూడు బీర్, మూడు చికెన్ బిరియానీ ఆర్డరిచ్చాడు కృష్ణకాంత్. చెప్పేదంతా ఆశ్చర్యంగా వింటున్నాడు రవిరాజ్. తానెప్పుడూ మిలటరీలో పనిచేయలేదే? మరెవరిగురించో అయితే నాకు సంబంధించిన కేసంటాడేంటి అర్థం కావటం లేదు. కృష్ణకాంత్ త్రిబుల్ ఫైవ్ సిగరెట్టు ఒకటి తీసి కాలుస్తూ గాలిలోకి పొగ వదులుతున్నాడు. నీరజ ఎటువైపో చూస్తోంది. ఇక ఉండబట్టలేక అడిగాడు రవిరాజ్.

"చెప్పండి మిస్టర్ కృష్ణకాంత్. సగంలో ఆపితే సస్పెన్సుగా ఉంది. నిన్నటి వరకు పోయిన కేసు అదీ దొరుకుతుందోలేదోనని సస్పెన్సు. ఇప్పటివరకు మీరెవరో తెలియని సస్పెన్సు. ఇప్పుడు మీరు ఏం చెబుతారో తెలియని సస్పెన్సు. ఇక భరించలేకున్నాను. రవిరాజ్ అడిగాడు. కానీ ఇప్పుడు రవిరాజ్ కృష్ణకాంత్‌తో ఎంతో పరిచయమున్నట్లుగా మాట్లాడుతున్నాడు.

"సరే చెబుతాను. వినండి" అనేంతలోబేరర్ వచ్చి మూడు గ్లాసులు, మూడు బీర్‌లు, మూడు ప్లేట్లతో చికెన్ బిరియానీ తీసుకొచ్చాడు. అవన్నీ టేబుల్‌పై సర్ది ఉంచాడు. చీర్స్ చెప్పకుని ముగ్గురూ బీర్ సిప్ చేయటం ప్రారంభించేరు.

"మా ఇన్విస్టిగేషనులో శేఖర్ మీ ఊళ్లో ఉన్నట్లుగా తేలింది. ఆ తరువాత మీ కంపెనీలో మేనేజరుగా ఉన్నట్లు తెలిసింది. అరెస్టు చేయవచ్చు. కానీ అతను చచ్చిపోయినా సరే నిజాన్ని ఒప్పుకోకపోవచ్చు. అతని దగ్గర దొరకాల్సిన సాక్ష్యాలు కావాలి. దండో




పాయము పనికిరాదు"

"మా మేనేజరు రంగనాథమా? " ఆశ్చర్యం ప్రకటించాడు రవిరాజ్. ఎంతోమంచిగా ఉంటాడు. సుమారు యాభై ఐదేళ్ల వయస్సుంటుందేమో! చాలా కష్టపడి పని చేసేవాడు. చాలా నెమ్మదస్తుడు. కృష్ణకాంత్ చెప్పేది తనకు రుచించలేదు. నమ్మశక్యం కాలేదు. అందుకే మీకు సంబంధించిన బ్రీఫ్‌కేసుని ఆ విధంగా తస్కరించాను. ఆ విషయం మీ ఆఫీసులో అందరితోపాటు రంగనాథంకు కూడా తెలిసింది. చావుకు అతను భయపడడు. అతని మీద నిఘా ఉన్నట్లు అతనికి తెలియదు. మీ సొమ్ము పోయింది కాబట్టి మీ గురించి అతను ఆలోచిస్తాడు నెక్స్ట్ అతను దాచిన సొమ్ముకు కూడా భద్రత ఉండదు కాబట్టి అతను దాచిన సొమ్ముతో వేరొక ఊరికి వెళ్తాడు. మా ప్లానుప్రకారం పథకం వేశాను. ఊరంతా ఎన్నో రకాలుగా దొంగతనాలు జరుగుతున్నట్లు, పోలీసుల అసమర్థతను రూమర్లు సృష్టించాము. మీ బ్రీఫ్ కేసుకూడా పోవటంతో రంగనాథంలో చలనం ప్రారంభమయింది. నిన్నటి వరకు మనస్సును అదుపులో పెట్టుకున్నాడు. కానీ నిన్న ఆగలేకపోయాడు. నిన్న సాయంత్రం బయలుదేరి ఊరిచివరగా ఉన్న పేటలో నున్న ఒక ఇంటిలో ప్రవేశించాడు. ఆ ఇంటిలో క్రింద పోర్షనులో ఎవరో ఫ్యామిలీ నివసిస్తున్నారు. పై పోర్షన్లో ఒకేగది వుంది. ఆ గదిలో గోడకు సీక్రెట్ అరవుంది అందులో డబ్బు, కొన్ని కాగితాల నకళ్ళుతీసుకోవటం చూసి రంగనాథంని అరెస్టు చేశాము. అతనుఆ రూము చాలా సంవత్సరాల క్రితమే కొనివేశాడట. అప్పుడప్పుడు ఆ ఇంటిముందునుంచి ఆ ఇల్లు చూసుకుంటూ వెళ్తాడట. ఏ ఏడాదికో ఒకసారి లోపలకు వెళ్ళి ఒక గంట ఉండి వస్తాడట. మా ఎంక్వైరిలో తేలింది" చెప్పకుపోతున్నాడు కృష్ణకాంత్. ఆశ్చర్యంగా వింటున్నాడు రవిరాజ్.

"కానీ ఇంకో విషయం" అన్నాడు కృష్ణకాంత్.

"చెప్పండి త్వరగా ఇక ఎంతో సస్పెన్సును భరించలేను' అన్నాడు రవిరాజ్.

"రంగనాథం కొంతవరకు నిర్దోషి అని మా పరిశీలనలో వెల్లడౌతోంది"

"అదెట్లా?" అడిగాడు రవిరాజ్.

"అతనివద్ద ఉన్న సీక్రెట్ కరస్పాండెన్సు అనుసరించి మేము ఇన్వెస్టిగేషను చేస్తున్నాము. రంగనాథంను ప్రశ్నించగా అతను ఇలాచెప్పాడు. రంగనాథం స్నేహితుడు రఘురాజ్ ఈ రకమైన పనులు చేసేవాడనీ, కొన్నాళ్ళు అయిన తరువాత అతనికి గుండెపోటు రావటంతో ఇక కొద్ది రోజుల్లో అతను మరణిస్తాడని డాక్టర్లు చెప్పటంతో రంగనాథంను కలిసి ఈ కేషు, కాగితాలు ఇచ్చి ఎక్కడికైనా వెళ్లిపొమ్మని సుఖంగా బ్రతకమని చెప్పినట్లుగా, సొమ్ము చూసినాక ఆశ కలగటంతో తనుఈ విధంగా పేరు మార్చుకుని సుఖంగా బ్రతుకుతున్నట్లు రంగనాథం తెలిపాడు. ఇది వింటే రంగనాథం చెప్పిన విషయాలు చాలావరకు నిజమైనవని మా హెడ్ ఆఫీసు ఎంక్వైరీలో తేలింది. మరి రంగనాథంను ఏం చేస్తారు? అడిగాడు రవిరాజ్. ఇన్నాళ్ళు అసలు జరిగిన విషయాలను బయట పెట్టకపోవటంకూడా నేరమే గనుక అతనికి శిక్షపడుతుంది. కానీ పెద్ద శిక్షపడకపోవచ్చు" ముగించాడు కృష్ణకాంత్.

○

## ఎందుకు



రైల్వే స్టేషన్లలో టైమ్ టేబుళ్ల పెడ్తారు. అవి ఎందుకురా?" అడిగాడు మాష్టారు.

"రైలెంత లేటుగా వచ్చాయో తెలుసుకోవడానికి చెప్పాడు గోపి.

పద్మశ్రీ (మాణిక్యారం)